శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నృసింహుని సేవలో టిడిపి రాష్ట ప్రధానకార్యదర్శి బీదా రవిచంద్ర



**పెంచలకోన(రాపూరు), జూలై18ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని తెలుగుదేశం పార్టీరాష్ట ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ దర్శించుకోని పూజలు నిర్వహించారు. కోనకు వచ్చిన రవిచంద్రకుఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలోవేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఈయన వెంట టిడిపిరాష్ట నాయకులు డాక్టర్ జడ్. శివప్రసాద్, జన్ని రమణయ్య, పెంచలకోన దేవస్ధానం మాజీ పాలకమండలి సభ్యుడుపీర్ల సోమయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ నాయకుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, మాజీ ఏయంసీ ఛైర్మన్ కండేరమణయ్య, నాయకులు బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి, ఈగా సాంబశివా రెడ్డి, ఈగా రాజా రెడ్డి, పలవురు టిడిపి నేతలు, కార్యకర్తలు వున్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం..సివిల్ కోర్టు జడ్జి




**ఉదయగిరి, జులై 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలో పంచాయతీ కార్యాలయం నుండి నెల్లూరు వెళ్లే మార్గాన ఉన్న బీసీ కాలనీ వద్దగల సివిల్ కోర్టు వరకు జడ్జి అంజయ్య ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది మరియు లాయర్లు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనాదారులు కచ్చితంగా ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని ఆనయ సూచించారు. ప్రమాద సమయంలో గాయాల వలన ఎక్కువమంది చనిపోవడం జరుగుతున్నదని తలకు రక్షణగా హెల్మెట్ ను ధరించినట్లయితే చాలావరకు ప్రాణా నష్టాన్ని ఆపగలమని ఆయన సూచించారు. ప్రమాదం జరనడం అంటే ఒక వ్యక్తిని కోల్పోవడం కాదని కుటుంబం తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని ఆయన సూచించారు. యువకలు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ పాదాచారులను సైతం ఇబ్బంది పెడుతున్నారని అలాంచి చర్యలు లేకుండా తల్లిదండ్రులు తగిన సూచనలు పిల్లలకు ఇవ్వాలని ఆయన అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన తగిన శజక్షణ లేకపోవడం మితీమిరిన వేగం ప్రమాదాలకు కారణమువుతుందని వాహన చట్టాలకు లోబడి ప్రజలు నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త – వైద్యం** రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీలకు శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం స్ధానిక భారషాహిద్ దర్గాను ఒంగోలు పార్లమెంటు సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రొట్టెల పండుగకు దేశం నుండి కాక ఇతర దేశాల నుండి కూడా భక్తులు ఎక్కువ సంఖ్యలో బారాషాహీద్ దర్గాకు వస్తారన్నారు. బారాషాహీద్ ధర్గా వద్ద సౌకర్యాలు చాలా మెరుగ్గా ఉన్నాయని ఆయన అన్నారు. అలాగే స్వర్ణాల చెరువు వద్ద ఏర్పాట్లు కూడా చాలా బాగా ఉన్నాయని ఆయన తెలిపారు. నెల్లూరు దర్గాకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆ అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పార్లవమెంటు సభ్యులతో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్టానికి తలమానికం రొట్టెల పండుగ



నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త – వైద్యం ప్రపంచ దేశాలలో ఎక్కడ జరగని విధంగా నెల్లూరు జిల్లాలో రొట్టెల పండుగ నిర్వ హించడం గొప్ప విశేషమని ఈ పండుగ రాష్ట్రానికి తలమానికమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గురువారం స్ధానిక బార షాహిద్ దర్గా వద్ద రొట్టెల పం డుగ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో ముస్లీం మైనారిటీ ప్రజలు పండుగ వాతావరణంలో రొట్టెల పండుగను నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రొట్టెల పండుగలో పాల్గొనటానికి ప్రతి రోజు లక్షల సంఖ్యలో భక్తులు బారాషాహిద్ దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేసామన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బారాషాహీద్ దర్గాకు వచ్చే భక్తులతో వర్చువల్‌గా పాల్గొని శుభాకంక్షలు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి దర్గా వద్ద స్నానాల ఘట్ల వద్ద ప్రార్ధనా మందిరాల వద్ద ఎల్ఈడి స్ర్కీన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. బారాసాహిద్ దర్గా వద్ద భక్తుల తొక్కిసలాటజరగకుండా పోలీస్ అధికారులు పటిష్ట భద్రత కల్పించాలని చెప్పారు. బార షాహిద్ దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, బారాషాహిద్ దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ భాషా, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్, జిలల్లా ఎస్పి కృష్ణకాంత్, అదనపు ఎస్పి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు భారీ వర్షాలు

**బిట్రగుంట, జులై 18 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల దక్షిణ కోస్తా జిల్లాలలో ఈ నెల 19 నుండి రెండు రోజుల పాటు అక్కడక్కడ భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ప్రకృతి విపత్తుల సంస్థ నుండి ఆదేశాలు అందాయి. చెట్లు విరిగి విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం కలిగే అవకాశం వుందని కావున ప్రజలు ఇబ్బందిపడకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వుండాలని సూచించారు.

## ఫరూక్‌ని కలిసిన బీద రవిచంద్ర



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త – వైద్యం** విజయ వాడ మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ, న్యాయ సంక్షేమ శాఖా మంత్రి ఎండి ఫరూఖ్‌ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గురు వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫరుఖ్‌తో కొన్ని విషయాలను చర్చించారు. నెల్లూరు జిల్లా పర్యటనకు రావాలని ఎండి ఫరూక్‌ని బీద రవిచంద్ర ఆహ్వానించారు.

# రొట్టెల పండుగకురెండవ రోజు పోటెత్తిన భక్తులు

**సుమారు 2 లక్షల మందికి పైగా విచ్చేసిన భక్తులు**
**80 వేల మందికి పైగా భక్తులకు ఉచిత అన్నదానం**
**ఏర్పాట్లు ఘనం.. సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తజనం**
**అడుగడుగునా పరిశుభ్రతకు పెద్దపీట**
**వైద్య శిబిరాల్లో భక్తులకు ఉచిత వైద్య సేవలు**



**నెల్లూరు అర్బన్, జులై 18, ప్రభాతవార్త** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకురెండు రోజు భక్తులు పోటేత్తారు. గురువారం సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణ కాంత్, జేసి సేదుమాధవన్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచివిచ్చేసిన భక్తులకు తృప్తి వ్యక్తం చేస్తున్నారు..



**పటిష్ట బందోబస్తు...** దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూ లైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయినచిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికకులకు అప్పగిస్తున్నారు. ట్రాఫిక్ఇ బ్బందులు కలగకుండా ప్రత్యేకంగాదృష్టి సారిస్తున్నారు.

**పారిశుద్ద్య సిబ్బంది సేవలు భేష్..** దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ద్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుద్ద్య కార్యక్రమాలు నిరంతరంచేపడుతున్నారు. మరుగుదొడ్లనుఎప్పటి కప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్ర పరుస్తున్నారు. దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటర మణ ఎప్పటికప్పుడు పారిశుద్ద్యకార్యక్ర మాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు..** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలు భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. రెండురోజు సుమారు 2 వేలమంది పైగాభక్తులకు బిపి, రక్తపరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య కోరారు.

**అప్రమత్తంగా అగ్నిమాపకశాఖ...** స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగాబోట్లు, రెస్క్యూ బందాలను సిద్ధంగాఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం..** రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు అన్నదానకేంద్రాలను ఏర్పాటుచేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా, ంరెండు రోజు 80 వేల మందికి పైగా అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు :జిల్లా ఎస్పి కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, జులై 18, ప్రభాతవార్త** గురువారం అర్ధరాత్రి జరగనున్న గంధ మహోత్సవంనకు పగ ధ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ తెలిపారు. గురువారం దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌పాయింట్, ఇతర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాల నిఘా నీడలో బారాసాహీద్ దర్గాప్రాంగణం, పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 92, రెండవ రోజు 140 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లి దండ్రులకు పెద్దలను వారి కుటుంబ సభ్యులకు చేర్చి నట్లు తెలిపారు. సీసీఎస్ పోలీసులు గురువారం తొమ్మిది మంది పిక్ పాకెట్ సస్పెక్ట్‌లను గుర్తించి, విచారించి పంపగా, పోగొట్టుకున్న 3 బ్యాగులను బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. డాగ్ స్క్వాడ్, బిడి టీంలతో నిరతరం అణువణువు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. రెండవ రోజు సుమారు 1100 వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా మంది వృద్ధులకు, దివ్యాంగులకు దర్గా దర్శనం, రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికి దర్శనాలు , రొట్టెల మార్పిడి సజావుగా జరిగేటట్లు సేవలు అందించాల్సి న బాధ్యత పోలీస్ శాఖ పై ఉందని గుర్తు చేశారు. దర్గాలోనికి ప్రవేశం, నిష్క్రమ ప్రదేశాలలో బారికేడింగ్, ఘాట్‌లో రొట్టెల మార్పిడి ప్రదేశాలను స్వయంగా వెళ్లి సందర్శించి అధికారులకు పలు సూచించారు. స్వర్ణాల చెరువు వద్ద రొట్టెల మార్పిడి చేసుకునే భక్తులు అనామకులతో అప్రమత్తంగా ఉండాలని, యాత్రికులు భారీ వాహనాలకు టౌన్ లోనికి రాకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. టౌన్ పరిధిలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో ఎస్పితోపాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య, టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, కావలి డిఎస్పి వెంకటరమణ, సంతపేట సిఐ సుబ్బరాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# జగన్ పాలనతో రాష్ట్రం చిన్నా భిన్నం



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త – వైద్యం** జగన్ చేతగానితనంతో పరిపాలన కొనసాగించలేక రాష్ట్రం చిన్నాభిన్నం అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. నగరంలోని ఆనం నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అన్ని వ్యవస్థల్లో అవినీతి చోటు చేస్తుందన్నారు. వాటిని వెలికి తీసి వైట్ పేపర్‌ను నేడు విడుదల చేస్తున్నామన్నారు. గత ఐదేళ్ల కనీసం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కూడా లేదని, రాజధాని ఎక్కడ అని అడుగుతారన్న భయంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనీసం సెక్రటేరియట్ కూడా రాలేదన్నారు. ఆయన మంత్రి వర్గ సహచరుల పరిస్ధితి కూడా ఇదే విధంగా తయారయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా అందించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్‌కి 36 కోట్ల రూపాయిలతో పనులను చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 15 సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందని పేదలపై మోయలేని భారాలను మోపిందని ధ్వజమెత్తారు. రైతులకు, ప్రజలకు తమ ఆస్తులపై హక్కులు కోల్పోయేలా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే భయంకరమైన చట్టాన్ని తీసుకొని వచ్చిందన్నారు. ఈ యాక్టర్ త్వరలోనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వంలో సహజ వనరులను అవేచ్ఛగా దోచుకున్నా రని ఇసుక, సిలికా, క్వార్జీ ఇలా దేనిని వదలలే దన్నారు. ఫోర్ట్ ఎస్టేట్‌గా ఉన్న మీడియా, వారి ప్రతినిధుల పట్ల ఎంపి విజయసాయి రెడ్డి వ్యాఖ్యాలు జిగుప్సాకరంగా ఉన్నాయని విమర్శించారు. విజయ్ సాయి రెడ్డి నిరసిస్తూ సమావేశాలకు మీడియా ప్రతినిధులు వెళ్లకుండా ఉంటే మంచిదని ఆనం పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మీడియా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానా ఇచ్చిపోయిందని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఐదేళ్లలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర భవిష్యత్తు ఎంతో బాగుంటుందని ఆయన అన్నారు.

# ఉదయగిరిలో పర్యటించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, జులై 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని డిపోలో కుండ పోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హైదరాబాద్ ఆర్టీసీ సర్వీసులను ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ డిపో మేనేజర్ శ్రీనివాసులు తో కలిసి ప్రారంభించారు. ఉదయగిరి నుండి హైదరాబాదుకు రెండు కొత్త సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు ప్రజలకు మరింత సుఖవంతమైన ప్రయాణాన్ని చేకూర్చే విధంగా సెమీ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం ఉదయం నుండి ఉదయగిరిలో కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల సౌకర్యార్థం అనుకున్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయవందంగా నిర్వహించారు. అనంతరం డిపోలోని సిబ్బందితో కార్మికులతో కలిసి ఇష్టిగోష్టి నిర్వహింమిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. ఉదయగిరి డిపో నుండి పలు ప్రాంతాలకి మరిన్ని బస్సు సర్వీసులను నడిపే విధంగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. అనంతరం అక్కడ నుండి ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అక్కడున్న రోగులను వైద్య సేవలు గూర్చి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్య కేంద్రంలోని పలు డిపార్ట్మెంట్లను ఆయన తనఖీ చేసి క్షుణ్ణంగా అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలకు సత్వరం వైద్యం అదే విధంగా ప్రతి వైద్య సిబ్బంది అందుకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులలో రాత్రి సమయాలలో ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగుల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. త్వరలోనే ఉదయగిరి ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొస్తామని ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న యాదవ్ మైనార్టీ సెల్ నాయకులు అభిమానులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా లెప్రసీ వ్యాధి పై సర్వే



**పొదలకూరు, జులై 18, ప్రభాతవార్త :** పొదలకూరులోని లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ వ్యాధి పై ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రెసీ అధికారి డాక్టర్ సురేంద్ర బాలికల పాఠశాలలోని బాలికలకు లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వ్యాధి యొక్క లక్షణాలను తెలిపారు. చర్మం పై స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, కనెరెప్పలు మూతపడకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతి వేళ్ళు, కాలవేలు వంకర్లు రావడం తిరిగి అంగవైకల్యం రావడం. బహుళ ఔషద చికిత్స వలన కుష్టు వ్యాధి నయం చేయవచ్చున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ వ్యాధి యొక్క మందులు లభించును, వ్యాధిగ్రస్తులపై వివక్షత చూపకుండా సమాజంలో జీవించుటకు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పోరు లింగంపల్లిని, మొగులూరు సచివాలయం సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రిషిత, డిపిఎమ్ఓ మోహన్ రావు, ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు మస్తాన్ బి, ఆరోగ్య సహాయకుడు వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట సాగుదారుల హక్కు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహన



**పొదలకూరు, జులై 18, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని కనుపర్తి, ఆర్వై పాలెం, నావూరు, మోగళ్ళూరు, వావింటపర్తి గ్రామాలలో పంట సాగుదారుల హక్కు పత్రాల మంజూరుపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వాసు మాట్లాడుతూ పొదలకూరు మండలం 36 రెవెన్యూ గ్రామాలకు 1364 పంట సాగుదారుల హక్కు పత్రాలను లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రభుత్వం పంట సాగుదారఉలకు ఇచ్చే సిసిఆర్సి కార్డుల ద్వారా పట్టాదారునికి ఎలాంటి నష్టం వాటిల్లదని తెలియజేసారు. సిసిఆర్సి కార్డుల ద్వారా సాగుదారులకు కేవలం పండించిన పంటపై మాత్రమే హక్కు ఉంటుందని తెలియజేశారు. సిసిఆర్సి కార్డుల ద్వారా పంటసాగుదారులకు సబ్సీడీ విత్తనాలు, బ్యాంకు రుణ సదుపాయాలు పంట నష్టపరిహారం పొందుటకు ఉపయోగపడుతుందన్నారు. సిసిఆర్సిల ద్వారా పంటసాగుదారులు, పండించిన పంటనుధ్యానం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుటకు అనుమతించబడునని తెలిపారు. సిసిఆర్సి కార్డుల పంటసాగుదారులకు అందించుట ద్వారా పట్టాదారులకు భూ యాజమాన్య హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. సిసిఆర్సి కార్డు కేవలం 11 నెలల కాలపరిమితిని కలిగి వుంటుంటని పంట సాగుదారులకు ఎలాంటి భూ యాజమాన్య హక్కులు వర్తించవు అని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందజేసే సిసిఆర్సి కార్లుకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎ. వాసు, విఆర్ఓ సురేష్, సునిత, పోలిరెడ్డి, విహెచ్ఎ రత్నమ్మ, విహెచ్ఎ షఫీ, విఆర్ఆర్ శ్రీనివాస్ తేజ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కౌలురైతులకు కార్డు తప్పనిసరి.



**కొడవలూరు జూలై 15 ప్రభాతవార్త** కొడవలూరు మండలం, నాయుడుపాలెం, గండవరం గ్రామాలలో పంట సాగుదారు హక్కు పత్రం పై అవగాహాన కారక్రమాన్ని గురువారం మండల వ్యవసాయ శాఖాధికారి లక్ష్మీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె కౌలురైతులకు సిసిఆర్సి కార్డు యొక్క ప్రయోజనాలను, ఆవశ్యకత వివరించడం జరిగింది. ఈ కార్డు వలన ముఖ్యంగా కైలురైతులు ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే, నష్టపరిహారం పొందే అవకాశం ఉంది అని తెలియజేశారు. ఈ కార్డు ద్వారా బ్యాంకు ఋణాలు మరియు సబ్సీడీపై విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. అంతేకాక కార్డు ఆదారంగా పంట నమోదు మరియు ధాన్యం కొనుగోలుకు ఉపయోగపడుతుందన్నారు. కావున రైలందరూ సంబంధిత గ్రామ విఎఎను మరియు విఆర్వోను సంప్రదిం కార్డు పొందవలసిదగా సూంచారు. ఈ కార్యక్రమంలో ఎఇవో అనుష, విఆర్వోలు దుర్గాప్రసాద్, విజయభారతి, విఎఎలు శ్రావ్య, కవిత, గండవరం గ్రామ టీడీపి నాయకులు మాగుంట సతీష్‌రెడ్డి మరియు రైతులు పాల్గోన్నారు.



# బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు

## రెండవ రోజు పోటెత్తిన భక్తులు



ఫోటోలు : నంద మాల్యాద్రి







































# స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మునీర్‌జాన్



**కావలి రూరల్, జులై 18 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆల్ మైనార్టీస్, స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కావలి పట్టణానికి చెందిన షేక్ మునీర్‌జాన్‌ను ఎన్నుకోవడం జరిగింది. విజయవాడలోని గొల్లపూడి వద్ద జరిగిన ఆల్ మైనార్టీస్, స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో షేక్ మునీర్‌జాన్‌కు నియామక పత్రాన్ని అందజేసి సత్కరించారు. దీంతో కావలి పట్టణంలోని మునీర్‌జాన్ మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునీర్‌జాన్ మాట్లాడుతూ మైనార్టీ సెంట్రల్, స్టేట్ ఎంప్లాయిస్ సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ముత్తుకూరు పంచాయితీలో జరిగిన అవినీతిపై డిప్యూటీ సిఎంకు బహిరంగ లేఖ



**ముత్తుకూరు, జులై 18, ప్రభాతవార్త :** మండలంలోని ముత్తుకూరు పంచాయితీలోని జరిగిన కోట్ల అవినీతి పై స్థానిక సర్పంచ్ ఎస్టి మహిళ బూదూరు లక్ష్మి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి బహిరంగ లేఖను రాశారు. ఆ లేఖను గురువారం ఫ్యాక్స్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి నాయకులు అప్పటి పంచాయితీ కార్యదర్శి నన్ను చిత్రహింసలు గురి చేసి ఇష్టం వచ్చినట్లుగా, ఫోజరీ సంతకాలు పెట్టించుకుని కోట్ల రూపాయిలు బిల్లులు స్వాహా చేశారన్నారు. ఏ పనులు చేశారు. ఎందుకు సంతకాలు పెట్టాలని అడిగితే, అదంతా మా ఇష్టం అడిగేందుకు నీకు ఏమి హక్కు ఉందని హేళనగా మాట్లాడారన్నారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజన పైన దాడులు ఎక్కువయ్యాయని, అందుకు నిదర్శనం నేనేనని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. నా భర్త పై దాడి చేసి ఆయన పై కూడా అక్రమ కేసులు బనాయించారన్నారు. బయటకు వస్తే చంపేస్తారని ప్రాణభయం ఉందన్నారు. ఉప సర్పంచ్ మహిళ అయినా కూడా నన్ను హేళనగా మాట్లాడుతూ నీకు ఏం సంబంధం లేదు. మేము ఎక్కడ చెబితే అక్కడ సంతకాలు పెట్టాలా ఒకలా పెట్టకపోతే ఎలా పెట్టించుకోవాలి మాకు తెలుసు అంటూ భయభ్రాంతులకు గురిచేసారన్నారు. నాకు వైసిపి నాయకులు నరకం చూపించారన్నారు. ముత్తుకూరు పంచాయితీ జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరామని ఆమె చెప్పారు. అలాగే ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. బాధ్యులైన సెక్రటరీ పైన వైసిపి నాయకులు పైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# వసతి గృహాలను పరిశీలించిన మండల అధికారులు



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ, బాల బాలికల వసతి గృహ సముదాయాలను గురువారం ఎంపీడీవో శ్రీ రామాంజనేయులు , మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మలు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వసతి గృహంలోని విద్యార్థుల సంఖ్య దానిని అనుగుణంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర విషయాలపై నిశిత పరిశీలన చేపట్టారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై వారు సంక్షేమాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయా అనే విషయాలపై వారు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక పాటించాలన్నారు. వంట గదులను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో విద్యార్థులకు మంచినీటిని కాచి ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సంక్షేమాధికారులు వెంకట్రావు, పద్మావతి, మేరీ సుప్రజ, జ్యోతిరాణిలు ఉన్నారు.

# టేబుల్ మీదే.. డిప్యూటీ సీఎం చిత్రపటం



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చిత్రపటంతో పాటు డిప్యూటీ సీఎం చిత్రపటం కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు దారపనేని శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఉన్న చిత్రపటాలను అందజేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఫొటోలు ఏర్పాటు చేసినా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మాత్రం కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటం మాత్రమే గోడ మీద ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని టేబుల్ పైనే ఉంచేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు.

# అసంపూర్తి భవనాలతో విద్యార్థినుల అవస్థలు

### - జిల్లా కలెక్టర్ గారూ.. మీరైనా పట్టించుకోండి



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** ఒకవైపు ప్రభుత్వం అన్ని వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని చర్యలు చేపడుతున్నా సంబంధిత శాఖ అధికారుల్లో మాత్రం ఆశించిన మేర స్పందన ఉండకపోవడంతో ఫలితంగా విద్యార్థినులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. కోవూరు నియోజకవర్గానికి మండల కేంద్రమైన కోవూరు బీసీ బాలికల వసతి గృహంలో నెలకొంది. మొత్తం ఈ వసతి గృహంలో 156 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ వసతి గృహానికి కేవలం వంట గది, ఆఫీస్ రూమ్ పోగా మిగిలిన ఆరు రూముల్లో ఒక్కొక్క రూములో 20 నుంచి 30 మంది విద్యార్థినులు నిద్రపోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా విద్యార్థినులు అవస్థలతో కాలం వెల్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో ఈ బీసీ వసతి గృహానికి ఒక్కొక్క దానికి రూ. 15 లక్షల చొప్పు రెండు మంజూరయ్యాయి. ఈ పనులు పొందిన కాంట్రాక్టర్ కొంతమేర పనులు చేసి బిల్లులు రాకపోవడంతో సగంలో పనులు ఆపివేసి రెండు సంవత్సరాలు అయింది. ఈ విషయమై సంబంధిత సంక్షేమాధికారి జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లినా నిధుల కొరత కారణంగా భవనాలు పూర్తి చేయలేకపోయారు. ప్రస్తుతం నూతనంగా జిల్లాకు వచ్చిన కలెక్టర్ ఈ రెండు అసంపూర్తిగా ఉన్న భవనాలను పరిశీలించి నిధులు మంజూరు చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. రెండు భవనాలు పూర్తయితే విద్యార్థినులకు ఎంతో మేలు ఉంటుందని వారు భావిస్తున్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన గోదాము నిర్మాణ పనులు



**కోవూరు జూలై 18 ప్రభాత వార్త :** పడుగుపాడు సహకార సొసైటీకి సంబంధించి నాబార్డు ద్వారా మంజూరైన 40 లక్షల నిధులతో చేపడుతున్న గోదాము నిర్మాణ పనులు ఎట్టకేలకు గురువారం ప్రారంభమయ్యాయి. గతంలో చేపట్టిన పలు నిర్మాణ పనులు ఆశించిన మేర నాణ్యతా ప్రమాణాలు లేవని, సంబంధిత సొసైటీ పాలకవర్గం , అధికారులు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ మేరకు పనులు పొందిన ఏజెన్సీ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ నిర్మాణ పనులు చెర్లోపాలెంలోని గోదాముల్లో ప్రారంభమయ్యాయి.

# వలసలు పోతూ మరణిస్తున్న గిరిజనలు



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త - వైద్యం :** రాష్ట్రంలో వేలాదిమంది మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు తినడానికి తిండి లేక వారి బిడ్డలను బతికించుకునేందుకు కూలీ పనులు చేసి జీవించేందుకు ఇతర ప్రాంతాలకు వలసలు పోతూ ఎంతోమంది మరణిస్తున్నారని యానాది సంఘాల రాష్ట్ర మహాకూటమి అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి తెలిపారు. గురువారం నగరంలోని ఐటిడిఏ కార్యాలయంలోని ఇంచార్జి పిఒ పరిమళకి బాపట్ల వెంకటపతి ఆ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజనులు సుమారు 12 లక్షల మంది ఉంటే వారికి కనీసం రేషన్ కార్డులు సైతం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారి పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది అన్నారు. అయితే వారికి కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు కూడా అసలు అందడం లేదన్నారు. వారికి విద్య, వైద్యం అందడం లేదని ఇప్పటికైనా వారిని గుర్తించి సకాలంలో వారికి విద్యా, వైద్యాన్ని ఆధార్ కార్డు, రేషన్ కార్డులను అందజేసి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలను కూడా ఇవ్వాలని వెంకటపతి ఇన్చార్జి పిఒకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి చలంచర్ల ప్రసాదు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఇండ్ల సుజాత, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుల సుధీర్ బాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు మానికల గోపాలకృష్ణ, నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు అద్దూరి అరుణ, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు ఏకశిరి మురళి, నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గందల రమేష్, మల్లికార్జున రావు, శివాజీ, బాజీ, చలందర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి




**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని స్పెషల్ మెజిస్ట్రేట్ ఐ. కృష్ణయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ లీగల్ సెల్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని పేర్కొంటూ కోవూరులోని కోర్టు ప్రాంగణం నుంచి న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంలో వారి కారణంగా వారి కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. ప్రాణం చాలా విలువైనదని, కనీసం రహదారికి సంబంధించిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించుకోవచ్చన్నారు. రహదారుల్లో ద్విచక్ర వాహనచోదకులు ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించని కారణంగా ప్రమాదాలు జరిగిన సందర్భంలో వారి ప్రాణాలకే ముప్పు వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ విధి హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ అసిస్టెంట్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. కాత్యాయిని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కే సలీమ్‌బాషా, కార్యదర్శి పి. బాబు, వి. రాంబాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి సరఫరాలో అలసత్వవద్దు...సీజనల్ వాధులపై అప్రమత్తంగ వుండండి



**జలదంకి, జులై18, ప్రభాతవార్త :** గ్రామాలలో త్రాగునీటి సరఫరాలో నర్లక్ష్యం వహించకుండా ఎప్పటి కప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు సౌకర్యవంతంగ వుండే విదంగ కార్యదర్శులు మసలుకోవాలని ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం మండల సర్వసభ్యసమావేశం మండలాధ్యక్షుడు అధ్యక్షతన జరిగింది. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. పల్లెల్లో పారిశుద్య మెరుగునకు చర్యలు తీసుకుంటూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగ వుండాలని పిలుపునిచ్చారు. అందుకు ఆరోగ్యశాఖ, పంచాయతీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే పలు గ్రామాలలో విద్యుత్ పరమైన సమస్యలు తలెత్తి వినియోగదారులు ఇక్కట్లు పడుతున్న వైనం తన దృష్టికి వచ్చిందని ట్రాన్స్‌కో అధికారులు దానిపై దృష్టి మరల్చి పరిష్కరించాలని చెప్పారు. కొందరు అధికారులు సభకు హాజరు కాకుండ దుమ్మా కొట్టడంపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తంచేశారు. గట్టుపల్లి హరిజన ఎస్‌సి కాలనీలో ఇరవై రోజులనుంచి మంచినీటి సమస్య ఎందుకు పరిష్కరించలేదని పంచాయతి కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే జమ్ములపాళెం అరుందతీయ కాలనీలో స్మశాన స్థల వివాదం వుంది తహసిల్‌దార్ స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు. పలు శాఖల అధికారులు ఆయా డిపార్టుమెంట్ల వారీగ చేపట్టి వున్న వైనాన్ని సభకు వివరించారు. ఇంకా ఎక్కడైన సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, మేకల ధనమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, తహసిల్‌దార్ ఎన్ వాసు, ఎంపిడిఒ రామచంద్రయ్య, ఎంపిటిసిలుసర్పంచ్‌లు, అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.

# జలదంకిలో మొహర్రం వేడుకలు...కోలాహలంగ నిమజ్జంనం



**జలదంకి, జులై18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జలదంకిలో గత నాలుగురోజులుగ జరుగుతున్న మొహర్రం వేడుకలు గురువారంతో ముగిశాయి, చివరిరోజు పీర్ల నిమజ్జనోత్సవం కోలాహలం మధ్య సాగింది. ముజహర్‌లు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పీర్లను యువత చేబూనారు. అనంతరం అగ్నిగుండాన్ని పూడ్చి సాంప్రదాయ బద్దంగ పుష్పాలు, తమలపాకులు చల్లి ముజార్ల తంతును భక్తి శ్రద్దలతోపూర్తిచేశారు. అనంతరం ఊరేగింపు ప్రారంభమైంది. బ్యాంక్ బజారునుంచి పంచాయతీ కార్యాలయం మీదుగ సాగి తూర్పు దొరువులో నిమజ్జనంచేశారు. ఈసందర్బంగ డిజె సౌండ్స్, డప్పు వాయిద్యాలు, బాణాసంచాపేలుళ్ళ కోలాట నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్సవం సాగేకొద్ది యవత కేరింతలు కొడుతు చిందులు వేశారు. ఎక్కడా ఎలాంటి అపశృతులకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముజహర్‌లు అల్లాభాష, పెదనా యబ్, చిననాయబ్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, ఎస్‌కె భాష, ఇమాంస, గులామ్‌భాష, ఎస్‌కె రసూల్, ఎస్‌కె భాబు భాష, పెదనాయబ్, చిననాయబ్, ఎస్‌కె భాష, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, ఇమాంస, గులాంభాష, ఎస్‌కె రసూల్, ఎస్‌కె బాబు, తదితరులు అందరి ప్రశంసలందుకున్నారు.

# ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో నాల్గోవ విడత జనసేన కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ మండలాధ్యక్షులు మాదవ్ తెలిపారు. తమ నాయకులు, పార్టీ వ్యవస్థాపకులు, డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం లాంచనంగా ప్రారంభంచడం జరిగిందిని. ఆదివారం నుండి అన్ని గ్రామాలలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అందరు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతారని ఆయన తెలిపారు. ప్రస్తుతం జనసేన పార్టీ పట్ల ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు. పార్టీ కోసంకష్టపడిన కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా కల్పించాలన్న లక్ష్యంతో మానాయకులు పార్టీ అద్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకులకు, కార్యకర్తలకు 5 లక్షల జీవిత భీమాతోపాటు, 50 వేలు ప్రమాద భీమా కూడా కల్పిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే కావ్య ఆశీస్సులు పొందిన వైద్యశాల కమిటీ సభ్యుడు చవల రామకృష్ణ



**కావలి, జులై 18 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాల అద్వయిజరీ కమిటీ సభ్యుడుగా నియమితులైన కావలి రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నేత చవల రామకృష్ణ గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసి ఆశీస్సులు పొందారు. వార్డులోని టిడిపి నేతలతో చవల ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా వైద్యశాలకు వచ్చే పేద రోగులకు సకాలంలో సరైన వైద్యం అందేలా పాటుపడాలని ఎమ్మెల్యే కావ్య కోరారు.

# విద్యుత్ ప్రమాదాలపై అవగాహన



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త - వైద్యం :** నగరంలోని విద్యుత్ భవన్‌లో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయన్ విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ లావణ్య లక్ష్మి సూచనల మేరకు విద్యుత్ ప్రమాదాల భద్రతపై విద్యుత్ భద్రత సంచాలకులు ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి, గుంటూరు వారు జారీ చేసిన జాగ్రత్తల గురించి గృహ, వాణిజ్య, వ్యవసాయదారులు, రైతు కూలీలకు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అవగాహన కల్పించాలి అనే అంశంపై సిబ్బందికి నేటి నుండి నెల్లూరు విద్యుత్ విజిలెన్స్ విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది అవగాహన సదస్సు కల్పిస్తారని తెలిపారు. ట్రాన్స్‌కో జేడీఎం కెవిఎన్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు ఇప్పటికే విజిలెన్స్, ఆపరేషన్ ఫీల్డ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో డిటిఆర్ తెఫ్ట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పుడు విద్యుత్ ప్రమాదాల నివారణకు కూడా పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మన నెల్లూరు జిల్లాలో పంటలను కాపాడుకునేందుకు అడవి జంతువులు చంపేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ పెన్సింగ్, పొలాలలో తెగిపడి లేదా జారిపడి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు, ఇన్సులేషన్ పాడయిన ప్లగ్‌లు లేని వర్షాలకు నీట మునిగి ఉన్న విద్యుత్ మోటార్లు, అనధికారికంగా దోటీలు తొలగించడం, తడి బట్టలను విద్యుత్ సపోర్టు వైర్లకు వేలాడదీయడం, అజాగ్రత్తతో భవన నిర్మాణ కార్మికులు ఇనుపరాడ్లను విద్యుత్ తీగలకు తగిలే విధంగా పై అంతస్తులు చేర్చడం, తగులైన్ క్లియరెన్స్ నిర్ధారణ లేకుండా ప్రైవేటు ఎలక్ట్రీషన్లతో విద్యుత్ పనులు నిర్వహించడం అనేవి తరచూ సంభవించే విద్యుత్ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వినియోగదారులు వారి ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్విచ్‌లు, హోల్డర్లు, ఇతర పరికరాలను ఐఎస్ఐ నాణ్యత కలిగిన వాటిని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చు, వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకొనవలెను. వర్షం పడుతున్నప్పుడువిద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చు. వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకోవాలన్నారు. వర్షం పడుతున్నప్పుడువిద్యుత్ స్తంభాలు, స్టే వైర్లను ముట్టుకోరాదన్నారు. తడి చేతులతో, తడి కాళ్లతో ఉన్నప్పుడు స్విచ్‌లను వేయరాదన్నారు. తడి చేతులతో, తడి కాళ్ళతో ఉన్నప్పుడు స్విచ్‌లను వేయరాదు. విద్యుత్‌కి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించవలెనన్నారు. ఇతర ప్రైవేటు వ్యక్తులను సంప్రదించరాదు. తోటలలో కానీ, పొలాలలో కానీ ఇతర ఏ ప్రదేశంలోనైనా విద్యుత్ ప్రసారం జరిగే తీగలు తెగి పడి ఉంటే వాటిని నేరుగా తాకరాదు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912కి తెలియచేయవలెను. విద్యుత్ వినియోగదారులు ప్రమాదాల భారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు వల్లే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించి ప్రమాదాల భారిన పడకుండా ఉండాలని తెలిపారు.

# చౌక ధరలకే బియ్యం, కందిపప్పు విక్రయాలు ప్రారంబం



**రాపూరు, జూలై18ప్రభాతవార్త :** నిత్యవసర సరకుల ధరలు ఎక్కువగా వుండటంతో రాష్ట ప్రభుత్వం ఆదేశాల మేరకు తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు విక్రయాలను రాపూరులోని ఆరోగ్య సూపర్ మార్కెట్‌లో తహశిల్దార్ వెంకటస్వామి ప్రారంబించారు. ఈ సందర్బంగా తహశిల్దార్ మాట్లాడుతూ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో కందిపప్పు రూ. 181 వుండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దానిని ఇక్కడ రూ.160కె విక్రయిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్టీమ్డ్ బిపిటి, సోనా మసూరి బియ్యం ధర మార్కెట్‌లో రూ.56 వుండగా ఇక్కడ రూ.49కి, పచ్చి బిపిటి, సోనా మసూరి ధర రూ. 53 వుండగా వాటిని రూ.48 కే విక్రయిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈయన వెంట డిప్యూటీ తహశిల్దార్‌లు సురేఖ, సునీల్, సీనియర్ సహాయకుడు హరిబాబు, గ్రామ రెవెన్యూ అధికారి సందీప్ తదితరులున్నారు.

# జువ్వలదిన్నె హార్బర్‌కు త్వరలో వీడనున్న గ్రహణం

**బిట్రగుంట, జులై 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టకేలకు మండలంలో సుమారు 300 కోట్ల రూపాయలతో నిర్మించి వున్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు గ్రహణం వీడనున్నది. గత ప్రభుత్వ హయాంలో పనులు ఊపందుకున్నప్పటికీ రాజకీయ, సాంకేతిక కారణాల వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో మత్స్యకారులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో 2019 సార్వత్రిక ఎన్నికల ముందు జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్‌కు, దగదర్తి విమానాశ్రయానికి ఆయన శంఖుస్థాపన చేసిన విషయం విధితమే. అయితే తర్వాత రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటికీ షిపింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేయడంలో రాజకీయ, సాంకేతిక కారణాలు జాప్యమవుతూ వచ్చాయి. కాగా బుధవారం రాత్రి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మత్స్యకారులు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో షిపింగ్ హార్బర్ నిర్మాణం ప్రారంభించేందుకు సరైన ముహూర్తం కోసం వేచి వున్నామని పనులన్ని పూర్తి చేసి దీన్ని జాతికి అంకితం చేస్తామని మత్స్యకారుల హర్షధ్వానాల మధ్య ప్రకటించడంతో దాదాపుగా ప్రారంభానికి గ్రహణం వీడిందని తెలుస్తుంది.

# కౌలు రైతు గుర్తింపు కార్డు వల్ల మేలు



**ఉలవపాడు, జులై 18, ప్రభాతవార్త :** కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందిస్తున్నట్లు ఉలవపాడు మండల వ్యవసాయాధికారి బి.తిరుమల జ్యోతి అన్నారు. ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల, భీమవరం, వీరేపల్లి రైతు భరోసా కేంద్రాల్లో కౌలు రైతు కార్డు వలన ఉపయోగాలు, రైతు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ యజమానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, పంట నమోదు, పంట నష్టం, విత్తన సబ్సిడీ తదితర సేవలను కౌలు దారులకు కూడా అందించేందుకు ఈ గుర్తింపు కార్డు దోహదపడుతుందన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, యాంత్రీకరణ పరికరాలు, మారుతున్న వాతావరణ పరిస్థితులను అనుసరించి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విపిఆర్‌ని కలిసిన బిజెపి నేతలు



**నెల్లూరు, జులై 18, ప్రభాతవార్త – వైద్యం :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గురువారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న విపిఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గ్రామాలలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు. ఎంపి నిధులతో పలు గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయనకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విపిఆర్ మాట్లాడుతూ బిజెపి నాయకులు తెలియచేసిన సమస్యలు పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడుతల రమేష్ మొగరాల సురేష్, యర్రబోలు రాజేష్, నరసింహులు నాయుడు, కందికట్ల రాజేశ్వరి యాకశిరి ఫణిరాజు, ముక్కు రాధాకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ సభ్యురాలు నాగలక్ష్మి



**కావలి, జులై 18 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ సభ్యురాలుగా ఎంపికైన దివంగత టిడిపి సీనియర్ నేత ఆత్మకూరి బ్రహ్మయ్య సతీమణి ఆత్మకూరి నాగలక్ష్మి గురువారం ముసునూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమెను దుశ్శాలువతో సత్కరించి ఎమ్మెల్యే పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా వైద్యశాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరి నాగలక్ష్మి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయనని పేద రోగుల అభ్యున్నతికి పాటుపడతానని, ప్రశంసలు అందుకుంటానని ఆమె తెలిపారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 22వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సాయిసహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా సాయినామ సంకీర్తనలు, సత్సంగ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దేగపూడి రామచంద్రరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ నిర్వాహకులు ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైసిపి పాలనలో సహజ వనరుల దోపిడీ, భూదందాలు !
## ఇళ్ల పట్టాలలో ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వైసిపి నేతలు !!



**కావలి, జులై 18 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ పాలనలో సహజ వనరుల దోపిడీ, భూదందాలకు అడ్డుఆపు లేకుండా పోయిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడారు. ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. వైసిపి పాలనలో ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూఆక్రమణలు జరిగాయన్నారు. వాటి విలువ 35,576 కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. వైసిపి తీసుకొచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512ను రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పేరుతో వైసిపి నేతలు భూదోపిడీకి పాల్పడ్డారన్నారు. ప్రైవేట్ వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆఫీసర్‌గా నియమించి పేద ప్రజల భూముల్ని కొట్టేయాలని కుట్రపన్నారన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదన్నారు. కానీ నల్లచట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్‌రెడ్డి ప్రభుత్వ జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారన్నారు. సొంత వారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడలు జగన్‌రెడ్డి పన్నారన్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసిపి నేతలే నిర్ణయించేవారన్నారు. అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేశారన్నారు. అనేక రెట్ల పరిహారం కొట్టేశారన్నారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసిపి నేతల బాగోతాల గురించి సాక్షాదారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపర్చడం జరిగిందన్నారు. ఇళ్ల పట్టాలలో వైసిపి నేతలు ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని వీరి దగ్గర నుంచి ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమ కడతామన్నారు. వైసిపి జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు తీసుకున్నారన్నారు. మొత్తం 300 కోట్ల రూపాయల విలువైన భూమిని అధికారాన్ని అడ్డంపెట్టుకుని కేటాయించుకున్నారన్నారు. కొండలను సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండును కొట్టేశారన్నారు. ఇష్టానుసారంగా, యేథచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా వైసిపి ఎమ్మెల్యేలు అక్రమంగా భూగర్భ వనరులను తొవ్వేశారన్నారు. వైసిపి నేతలు ఇసుకాసురుల అవతారాలు ఎత్తి ఇసుకను మింగేశారన్నారు. వేలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో వున్న నిధులను సైతం వైసిపి నాయకులు వదిలిపెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారన్నారు. జెపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి 800 కోట్ల రూపాయిలు మినహాయించారన్నారు. మింగేసిన ఇసుకతో దాదాపు 10 లక్షలకు పైగా ఇళ్లు కట్టుకోవచ్చునన్నారు. వైసిపి నేతల అక్రమాలను ప్రజల ముందు వుంచుతామన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం.



**కలిగిరి, జూలై18, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో గురువారం జనసేన సభ్యత్వాన్ని ఆపార్టీ మండల అద్యక్షులు బండారు లక్ష్మీన్నారాయణ ఆద్వర్యంలో లాంచనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమానికిఉదయగిరి సమన్వయకర్త ముఖ్య అతిదిగా కొట్టే వెంకటేశ్వర్లు పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈసందర్బంగా కలిగిరిలోగురువారం ఒక్కరోజే 50మంది జనసేన సభ్యత్వ తీసుకున్నట్లు లక్ష్మీన్నారాయణ తెలిపారు. అనంతరం 8మండలాల అద్యక్షులతో సమావేశమైన కొట్టే వెంకటేశ్వర్లు సభ్యత్వ నమోదుపై పలుసూచనలు, సలహాలు అందజేశారు.

## జనసేన సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



**–పవన్‌కళ్యాణ్ ఆశయసాధనకోసం కృషి**

**నెల్లూరు,జులై18 ప్రభాతవార్త–విద్య ;** పార్టీ పటిష్టత కోసం చేపట్టిన జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జునయాదవ్ మాట్లాడుతు పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయ్యాలన్నారు. అలాగే నాయకులకు, కార్యకర్తలకు అండగా జిల్లా కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, జిల్లాలో జనసే పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తీసుకువచ్చేలా ఈ సభ్యత్వ నమోదను కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలన్నారు. మరో కోర్ కమిటి సభ్యులు గునుకుల కిషోర్ మాట్లాడుతు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచిన 30 రోజుల్లోనే ప్రజలకు అవసరమైన అన్నీ కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాభివృద్ధి జనసేనతోనే సాధ్యమని పేర్కొన్నారు. తమ పార్టీ జాతీయమీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచలన మేరకు నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదు ను ఓ ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదుకు సబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటి సభ్యులు సయ్యద్ ఆజాద్ జమీర్, శ్రీరామ్, కారంపూడి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, రాజేష్, పావుజెన్ని శేఖర్‌రెడ్డి, రాము, నాగరత న్నమ్మ, మంచికంటి శ్యామ్ , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు
## మానవత్వం చాటుకున్న సంగం ఎస్ఐ



**సంగం జులై 18 ప్రభాతవార్త :** సంగం ముంబాయి రహదారిలో కావలి కాలువ బ్రిడ్జి వద్ద గుంటలో అదుపుతప్పి స్కూటిలో వెలుతున్న వ్యక్తి కిందపడిపోయాడు. అదే సమయంలో సంగం వైపు వస్తున్న వ్యాను స్కూటీని వెనుక వైపు నుండి లాక్కొని వెళ్లింది. ఈ సంఘటనలో స్కూటీపైన వెళుతున్న వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ నాగార్జునరెడ్డి తన జీపులో ఆలస్యం చేయకుండా క్షతగాత్రుడ్ని బుచ్చిరెడ్డిపాళెంలోని వైద్యశాలకు తీసుకొని వెళ్లారు. పోలీసులకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన డీప్యూటీ డీఈవో



**కందుకూరు/వలేటివారిపాలెం జూలై 18, ప్రభాతవార్త :** విద్యార్థుల బోధనను మెరుగుపరుచుటకు అవసరమైన టీచ్ టూల్ అనే శిక్షణా కార్యక్రమాన్ని కందుకూరు డీప్యూటీ డీఈవో ఎం.వి.వి.ప్రసాదరావు గురువారం ప్రారంభించారు. స్దానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమము ఈ నెల 18 నుంచి27వ తేదీ వరకు 9రోజులుపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచస్దాయి ప్రమాణాలుతో కూడిన విద్యాబోధనే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తరగతి గదిలో ప్రతినిమిషం విద్యాభివృద్ధికి వినియోగించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సపోర్టింగ్ ఆంద్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌పర్మేషన్‌ను ప్రపంచబ్యాంకు ప్రాజక్టులో బాగంగా ఈ ట్రైనింగు కార్యక్రమాన్నిఅమలుచేస్తున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మల్లికార్జునరావు, సుబ్బారెడ్డి, హెచ్‌ఎం నరసింహమూర్తి ,శ్రీనివాసరావ ట్రైనీలు అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## కలవళ్లలో ఆలయభూములకు బహిరంగవేలం
## గత ఏడాదకంటే తగ్గిన ఆదాయం

**వలేటివారిపాలెం జూలై 18, ప్రభాతవార్త :** మండలంలోని కలవళ్లలోగల ఆలయభూములకు కౌలుసాగునిమిత్తం గురువారం బహిరంగవేలం వేశారు. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది కౌలు ద్వారా ఆదాయం గణనీయంగా తగ్గింది. వివరాల్లోకి వెళితే..కలవళ్లలో శ్రీ మదనగోపాలస్వామికి 38.27సెంట్లు, శ్రీమల్లేశ్వరస్వామికి 16.90సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఇది ఏటా కౌలుకి ఇవ్వడం ఆనవాయితీ. ఇందులో బాగంగా గురువారం ఆలయ అధికారులు వంశీ, బాస్కర్‌రెడ్డిలు కౌలుసాగు నిమిత్తం ఈ భూములను బహిరంగవేలాం వేశారు. మల్లేశ్వరస్వామి భూమి 16.90 ఎకరాలను రూ.3,77,000లు,పాడుకున్నారు. ఎకరా దాదాపు రూ.22వేలు పలికింది. అదేవిధంగా మదనగోపాలస్వామి 38.27ఎకాల భూములను రూ.7,40,200లుకి కైవసం చేసకున్నారు. ఈ భూమి ఎకరా రూ.20వేలు ధర పలికింది. వాస్తవానికి ఎకరా కళవళ్లలో పొలాన్ని బట్టి 25వేలు నుంచి 40వేలు దాకా ఉందని పలువురు రైతులు చెప్తున్నారు. పైగ గత ఏడాది కంటే ఈ ఏడాద రెండు దేవాలయాల భూములను తక్కువ ధరకు పాడారు. హెచ్చు పాట రాకపోవడంతో పాటఖరారు చేసినట్లు అధికారులు చెప్తున్నారు. గతంలో ఇదే భూమికి మదనగోపాలస్వామి ఆలయానికి రూ.8,72,400లు, మల్లేశ్వరస్వామి ఆలయానికిరూ.4,20,000లు రావడం గమనార్హం. కలవళ్లరామాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయసిబ్బంది మధు,పావని తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌పై పంచాయితీ కార్యదర్శి పిర్యాదు



**చేజర్ల జులై 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ భవనాలపై ఎలాంటి అనుమతులు లేకుండా చేజర్ల మండలం యనమదల గ్రామ సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డి అడ్డుగోలుగా దాతల పేర్లు భవనంపై నమోదు చేసుకోవడంతో ఆపేర్లను జిల్లా అధికారుల ఆదేశానుసారం ప్రభుత్వ అధికారులు సోమవారం తొలగింపు కార్యక్రమం చేపట్టడంతో వారి విధులకు ఆటంకంకలిగించిన గ్రామ సర్పంచ్‌పై చేజర్ల పోలీస్ స్టేషన్‌లో పంచాయితీ కార్యదర్శి ఎస్‌కె.దౌలక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పంచాయితీ కార్యదర్శి తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా వున్నాయి. యనమదల గ్రామంలో ప్రభుత్వ భూమి, ప్రభుత్వ నిధులు తో నేర్మించిన ప్రభుత్వ భవనాలు గ్రామ సచివాలయం,రైతుభరోసా కేంద్రం,ఆరోగ్య ఉపకేంద్రాలపై,భవనాలపై ఎలాంటి అధికారుల అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్దంగా స్దలదాతలుగా గ్రామ సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డి, వారిపేరును వేసుకోవడంపైగ్రామస్తులు జిల్లా అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విచారణచేపట్టిన మండలాధికారులు, నాలుగు దపాలుగా పేర్లు తొలగించాలని పంచాయితీ కార్యదర్శి సర్పంచ్‌కి నోటీసులు ఇవ్వడం జరిగింది. అయిన భవనాలపై దాతలపేర్లు తొలగించకపోవడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భవనాలపై దాతలపేర్లు తొలగింపు శ్రీకారం చుట్టారు. తొలగింపు సమయంలో అధికారుల విదులకు ఆటంకలం కలిగించారని అలాగే భవనాలపై ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించారని వారిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయడం జరిగింది.

## టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటులకు అనుమతి ఇవ్వద్దు



**నెల్లూరు అర్బన్, జులై 18, ప్రభాతవార్త :** గత కొద్దీ రోజులుగా నగరంలో టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని ఇందుకు ఎలాంటి అనుమతి ఇవ్వవద్దని జిల్లా బీజేపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్‌కు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం సునీతమైందని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. టిప్పు సుల్తాన్ స్వతంత్ర సమరయోధుదు కాదని దానికి సంబంధించిన అన్ని వివరాలు తమ వద్ద ఉన్నాయని ఎవరు అడిగినా అందజేస్తామన్నారు. స్వాతంత్ర పోరాటం 1857 వరకు స్వాత్రంత్ర పోరాటం ప్రారంభం కాలేదనే విషయం అందరికి తెలుసునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నేతలు మిడతల రమేష్, కె. రాజేశ్వరి, రాధాకృష్ణ గౌడ్, మొగరాళ్ళ సురేష్, సుధీర్, ప్రవీణ్, పణింద్ర నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పరికరాలు పంపిణీచేసిన ఎమ్మెల్యే



**కందుకూరు/వలేటివారిపాలెం జూలై 18, ప్రభాతవార్త :** కందుకూరులో పలువురు దివ్యాంగులకు గురువారం స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు ట్రైసైకిళ్లు,బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకళ్లు, చంకకర్రలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. కోవూరు రోడ్డులోని స్వర్ణస్వయంకృషి మాన సిక వికలాంగులపాఠశాల ఆవరణలో సక్షమ్ స్వచ్ఛందసంస్ద నిర్వహకులు సిహెచ్. రామాంజనేయులు ఆధ్వర్య ంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅ తిధిగాపా ల్గొనా న్న రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివా ్యంగుల అభివృ ద్ధికి మానవతా దృక్పధ ంతో ప్రతి ఒక్కరూ సహకరిం చాలన్నారు. ఇందుకోసం పనిచేస్తున్న సక్షం సంస్దను అభినంద నీయమన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహాకారాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,ప్రముఖ వైద్యులు హరిణీ వైద్యశాల నిర్వహకులు డా॥ టి. మల్లికార్జునరావు, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు,పాఠశాల కరస్పాండెంటు సుబ్బారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## సంగంలో డెంగ్యూ...డయోరియోపై అవగాహన ర్యాలీ




**సంగం జులై 18 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో డెంగ్యూ,డయోరియాపై ప్రజలకు ఇఒపిఆర్‌డి అప్పాజీ, వైద్యసిబ్బంది. అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు వ్యక్తిగ పరిశుభ్రతతోపాటు,పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని వారు సూచించారు. ప్రజలు దోమల్ని పారద్రోలేందుకు ఉపయోగించాల్సిన పద్దతులు జాగ్రత్తల గురించి వివరించారు. ఇళ్ల సమీపంలో మురికి గుంటలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది,పలువురు అధికారులున్నారు.

# ముగిసిన శ్రీ కలిగిరమ్మతల్లి తిరుణాళ్లు

**కలిగిరి, జూలై18, ప్రభాతవార్త;** కలిగిరి గ్రామ దేవత శ్రీ కలిగిరమ్మ తల్లి తిరుణాళ్లు గురువారంతో ముగిశాయి. గురువారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం బక్తులు పాలపొంగళ్లతో అమ్మవారికి నైవేద్యాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన బక్తులకు అమ్మవారు శాకాంబరి రూపంలో బక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. అనంతరం జిర్రావారిపాలెంవారిచే పండరు బజనలు, బండ్లు తిరిగేకార్యక్రమాలు జరిగాయి. చివరగా మొక్కుబడి బక్తులు తమ మొక్కులు తీరినందుకు కృతజ్ఞతగా అమ్మవారికి పోతులను సమర్పించారు. ఈమేకపోతులను సుడిమానుకు తగిలించి అమ్మవారి గుడిచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణగా తిప్పుతారు. ఇది చూసేందుకు ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమ అనంతరం ఆలయ పెద్దలు అమ్మవారి వద్దశలవు తీసుకొని తిరుణాళ్లు ముగిసినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా కలిగిరి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి తిరుణాళ్లు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారు. కాగా అమ్మవారిని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ యంఎల్‌ఏ సతీమణి మేకపాటి శాంతకుమారి దర్శించుకొని అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





